క్లుప్తంగా

సచివాలయాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ రమణప్రకాష్

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరు, నలి శెట్టిపల్లె సచివాలయాలను శనివారం తవణం పల్లె ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమణప్రకాష్ తనిఖీ చేశారు. సచివాలయాల్లో రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. సచివాలయాల్లో కాస్ట్‌లీస్, ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డుల పంపిణీ, ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ గురించి ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించి సకాలంలో సర్వేలు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎంపీడీఓతో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి

తవణంపల్లె: మండలంలోని సచివాలయాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి ఆదేశించారు. స్థానిక సచివాలయంలో శనివారం ఆన్‌లైన్‌లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలోని 17 సచివాలయాల్లో ఇప్పటి వరకు 53 ఇంటి పట్టాదారులకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యమైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ఆన్‌లైన్ ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. తహసీల్దార్‌తోపాటు భూసర్వే డీటీ వెంకటరమణ, వీఆర్‌ఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.

రెవెన్యూ సంఘం నాయకుల నిరసన

చిత్తూరు కలెక్టరేట్: విజయనగరం జిల్లాలో కొండేపల్లి తహసీల్దార్ రమణయ్య హత్యపై రెవెన్యూ అసోసియేషన్ నాయకులు శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఆ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ తహసీల్దార్ హత్య ఘటనలో నిందితులపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డీఆర్‌ఓకు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులతో మాట్లాడుతున్న చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర దేవదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఆయన శనివారం ఉదయం కాణిపాకం విచ్చేయగా ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రసాదాల పోటు భవనం, నూతన క్యూ కాంప్లెక్స్ స్థలం, సామూహిక కల్యాణ మండపం, అన్నదాన సత్రం ఆధునీకరణ, బస్టాండ్ నుంచి ఆలయానికి వెళ్లే దారిలో శిల్పాలతో ఆర్చిటి మండపాలను నిర్మించనున్న స్థలం పరిశీలించారు. ఆలయ ఈఈ వెంకటనారాయణ, ఏఈఈలు శివానందరెడ్డి, అరవింద్, కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కలసికట్టుగా మట్టి పెట్టి..



టీడీపీ కార్యకర్తకు తుళ్లువా పసుపు కండువా వేస్తున్న మాజీ మంత్రి

తవణంపల్లె: మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి టీడీపీ కార్యకర్తలకే కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు ప్రచారం చేసి అభాసుపాలయ్యారు. వివరాల్లోకి వెళితే అమరనాథ్ రెడ్డి మండలానికి వస్తున్నారన్న సమాచారంతో టీడీపీ నాయకులు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. గతంలో వైఎస్సార్‌సీపీలో ఉన్న అమరనాథ రెడ్డితో స్థానిక నాయకులకు పరిచయం ఉంది. దీంతో మర్యాద కోసం పలకరించడానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ నాయకులకు టీడీపీ కండువాలు వేశారు. వీరితో పాటు మరికొందరు టీడీపీ కార్యకర్తలపై కండువాలు వేసి, వెంటనే ఫొటోలు తీశారు. అసలేం జరుగుతోందో అర్థంకాక జనం వింతగా చూశారు. ఇంతలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆయన్ను అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో చంద్రబాబు దగ్గర నుంచి మాజీ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు అందరూ కలిసికట్టుగా ప్రజలను మట్టి పెట్టే పనిలో ఉన్నారని అర్థమవుతోంది.

జగనన్నను గెలిపించడానికి సిద్ధం

- ఫ్యాను గుర్తుకే ఓటేస్తామన్న జనం
- విజయానందరెడ్డి ఎన్నికల ప్రచారం
- ప్రజలు, కార్యకర్తలతో మమేకం



చిత్తూరు: సిద్ధం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విజయానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించడానికి జనం సిద్ధంగా ఉన్నారని చిత్తూరు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి అన్నారు. స్థానిక శైలానపురం లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలుసుకున్నారు. ఇంకా అర్హులెవరైనా పథకాలు అందలేదా అని ఆరా తీశారు. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పథకాలు అందిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రెండేళ్లు కోవిడ్‌తో దేశం యావత్తు అతలాకుతలమైనా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మాత్రం ఆపకుండా అమలు చేశారని గుర్తుచేశారు. ఎంత మంది ఎన్ని చెప్పినా ఓటు మాత్రం ఫ్యాన్ గుర్తుకే వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ అముద, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షులు టిమ్ము, స్థానిక కార్పొరేటర్ గణేష్, మేస్త్రీ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఐటీ వింగ్‌తో సమావేశం

సమాచార సాంకేతిక విభాగం (ఐటీ వింగ్) నాయకులతో విజయానందరెడ్డి సమావేశమయ్యారు. జగనన్న అధికారంలో వచ్చినప్పటి నుంచి చేస్తున్న మంచిపనులను చూసి ఓర్వలేని ప్రతిపక్షం, ఎల్లోమీడియా తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. వాటిని గమనిస్తూ ప్రజలకు నిజాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. వారం తరాల్లో ఎన్నికల ప్రచారంలో తాము పాల్గొని జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తామన్నారు. చిత్తూరులో పార్టీని గెలిపించడానికి సిద్ధం అని వివరించారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

గుడిపాల: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని ఆశీర్వదించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని విజయానందరెడ్డి అన్నారు. గుడిపాల పంచాయతీలో శనివారం ఎంపీటీసీ గోవ్ల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి మరోసారి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు మరో 70 రోజులు గడువున్న ప్రస్తుత తరుణంలో కలసికట్టుగా కృషి చేసి మరోసారి జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయన్నన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారని చెప్పారు. ఎన్నికల హామీలను 99 శాతం అమలుచేసి పేదల స్థితిగతులను మార్చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్ని జెండాలు జతకట్టినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో తిరుగుతుంటే ఆదపడుచులు అందరూ జగనన్నకు అండగా ఉంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జనార్దన్, ఎంపీటీసీలు గోపి, యోవాన్, క్రిష్ణారెడ్డి, చిట్టిబాబు, దానియల్, బాబు, సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, మధుసూదన్ రాయల్, రజనీకాంత్, మోహన్‌నాయుడు, గోపి, రమేష్, రఘునాథన్, నవీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు శింబుసాగర్, సాయి, రమణ, నాగేంద్ర, గుండుసాయి, చిట్టిబాబు, వెంకటేష్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రవి, కరిముల్లా, రాజా పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

గుడిపాలలో శనివారం విజయానందరెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రూ.లక్షలు వెచ్చించి ప్లాంట్‌ను నిర్మించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు.





గుడిపాల: ప్రచారంలో భాగంగా దివ్యాంగులతో మాట్లాడుతున్న విజయానందరెడ్డి, వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న విజయానందరెడ్డి

వరసిద్ధుని సేవలో ప్రముఖులు



అన్నా రాంబాబు కుటుంబ సభ్యులతో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, అధికారులు



శివశ్రీనివాస్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, సాయంత్రం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ శివ శ్రీనివాస్(ఐఎఎస్) కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, అధికారులు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రమేష్, చిట్టిబాబు, బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా జగన్నాథ్

చిత్తూరు అర్బన్: చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా జగన్నాథ్ బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్‌కడప జిల్లా ఎర్రగుంట్ల మునిసిపల్ కమిషనర్‌గా (ఓడీ) పనిచేస్తున్న జగన్నాథ్‌ను చిత్తూరుకు బదిలీ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఈయన చిత్తూరులో కమిషనర్ అరుణను కలిసి బాధ్యతలు చేపట్టారు.

పక్కాగా ఓటర్ల జాబితా సవరణ



మాట్లాడుతున్న ఆర్డీఓ చిన్నయ్య

చిత్తూరు అర్బన్: ఓటర్ల జాబితా సవరణ దరఖాస్తులపై పక్కాగా విచారణ చేపట్టాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య ఏఈఆర్వో కమిషనర్ అరుణ బీఎల్వోలను ఆదేశించారు. నగరపాలక కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం వారు బీఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా ఫారం 6, 7, 8, 8ఎ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ తప్పనిసరిగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ సందర్భంగా సంబంధిత దృవత్రాలను కచ్చితంగా జత చేయాలని స్పష్టం చేశారు. కొత్తగా ఓటర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి ఆప్‌లోడ్ చేయాలన్నారు. సమావేశంలో సీఎంఎం గోపి, సూపర్‌వైజర్ అధికారులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

పక్కాగా పరిశీలన చేయండి

గుడిపాల: కొత్త ఓటర్లపై క్షుణ్ణంగా పరిశీలన చేపట్టాలని చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎక్కడైనా ఓటు ఉన్నా తిరిగి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించాలన్నారు. ఎవరైనా ఆన్‌లైన్లో ఓటు హక్కును నమోదు చేసుకున్నట్లయితే ప్రతి ఒక్క బీఎల్ఓ పక్కాగా పరిశీలన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లోమీడియా 'ఆత్మల' ఆపసోపాలు!





ఈనాడులో ప్రచురితమైన కథనం, చిన్నబ్బ మరణ ధ్రువీకరణ పత్రం

పూతలపట్టు: జిల్లా యంత్రాంగం పార దర్శకంగా సిద్ధం చేసిన ఓటరు జాబితాపై ఎల్లోమీడియా విషం కక్కుతోంది. ఎన్నికల వేళ ప్రచురించిన తర్వాత మరణించిన వారి వివరాలను పేర్కొంటూ నానా యాగీ సృష్టిస్తోంది. ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా ఆపసోపాలు పడుతోంది. వివరాలు.. పూతలపట్టు మండలం మద్దయ్యగారిపల్లె గ్రామంలో పి. చిన్నబ్బకు ఓటు హక్కు ఉంది. అతడు అనారోగ్య కారణంగా ఈ ఏడాది జనవరి 6వ తేదీన మరణించారు. అలాగే ఎం. బండపల్లె గ్రామంలో సరోజమ్మ అనే మహిళ సైతం ఓటరుగా జాబితాలో ఉంది. ఆమె కూడా ఇదే ఏడాది జనవరి 12వ తేదీన కన్ను మూసింది. ఇరు కుటుంబాల వారు మృతులకు సంబంధించిన డెత్ సర్టిఫికెట్లను ఆయా సచివాలయాల్లో తీసుకున్నారు. ఆదే సమయంలో మరణించిన వారి పేర్లను ఓటరు జాబితాలో తొలగించాలని ఫారమ్-7 సైతం అధికారులకు సమర్పించారు. ఇవేమీ పట్టించుకోని పచ్చ పత్రిక మాత్రం యథేచ్ఛగా తప్పుడు కథనం ప్రచురించింది. 'ఆత్మలకు ఓట్లు' పేరిట అసత్యాలు వండి వార్చింది. గత డిసెంబర్‌లో ప్రచురించిన ఓటరు జాబితాలను తీసుకువచ్చి.. ఈ ఏడాది జనవరిలో మృతి చెందిన వారికి ఓటు హక్కు కల్పించారని నిస్సిగ్గుగా పేర్కొంది.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

బంగారుపాళెం: మధ్యాహ్న భోజన పథకంలో నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంఈఓ రమేష్‌బాబు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎంఈఓ పాఠశాలలో పలురికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం పరిశుభ్రమైన రుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యంతో పాటు విద్య పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రామాణిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

చిత్తూరు కలెక్టరేట్: ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) రూపొందించిన డైరీ ఆవిష్కరించిన కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం డైరీని కలెక్టర్, ఎస్పీలు ఆవిష్కరించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ లోకనాథం, నాయకులు, అశోక్‌కుమార్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్‌పీఆర్ డీడీ పద్మజ, సీనియర్ పాత్రికేయులు సుభాష్‌బాబు, మూర్తి, రమేష్, గణపతి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వైద్యులు మహా శక్తులు



సీనియర్ వైద్యాధికారులు ఉషశ్రీ, శారదను సన్మానిస్తున్న పీజీ డాక్టర్లు, సిబ్బంది

చిత్తూరు రూరల్: మహిళా వైద్యులు మహాశక్తులని సీనియర్ వైద్యులు శేషసాయి అన్నారు. చిత్తూరు నగరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని ప్రసూతి విభాగంలో శనివారం జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ మహిళా వైద్యులు ఉషశ్రీ, శారదను పీజీ డాక్టర్లు, సిబ్బంది కలిసి సత్కరించి, బహుమతిని అందజేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. డాక్టర్ శేషసాయి మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైనదన్నారు. ఈ వృత్తిలో పురుషుల కంటే అధికంగా మహిళా వైద్యులు ఉన్నారని ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీరే వైద్య రంగంలో మహాశక్తులని, ఈసేవల్లో మరింత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వైద్య రంగానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వైద్య వృత్తిలో మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు మంజులత, శేషశ్రీ, ప్రశాంతి, ఆర్లిన్, ఇందుజ, కీర్తన, మాధురి, సాహితి, సంయుక్త, ఆయేషా, లహరి, ఐశ్వర్య, షర్మిల, స్వాతి, అంజుమా పాల్గొన్నారు.

నేడు మేరిమాతా రథోత్సవం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో మేరీమాత రథోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించనున్నారు. పలమనేరు రోడ్డులోని జాన్‌బాస్కో చర్చిలో ఆదివారం జాన్‌బాస్కో, మేరీమాత రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు చర్చి పెద్దలు తెలిపారు. సాయంత్రం జాన్‌బాస్కో చర్చి నుంచి ఎంఎస్ఆర్ సర్కిల్ మీదుగా గాంధీ విగ్రహం, చర్చివీధి, దర్గా సర్కిల్ వరకు రథోత్సవం జరుగుతుందన్నారు. నవదిన ప్రార్థనల్లో భాగంగా ఈ రథోత్సవ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం





తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు, హెచ్‌ఎం రాజేంద్రన్‌కు సన్మానం

గుడిపాల: తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్‌ను శనివారం ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఎన్నికల నేపథ్యంలో బాబూరాజేంద్రప్రసాద్‌ను నంద్యాల జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. మండలంలో స్పెషలాఫీసర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూఅందరి మన్ననలు పొందిన తహసీల్దార్ బదిలీపై వెళ్లడం బాధాకరం అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ కల్యాణి మాట్లాడుతూ చాలా మంది కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తుంటారని కానీ ఈయన మాత్రం నవ్వుతూనే పనిచేయించే వారని చెప్పారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు జయ కోడి, రజినీకాంత్, జనార్దన్, సుధాకర్‌నాయుడు, గుణవతి ఆయన్ను ఘనంగా సన్మానించారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

బంగారుపాళెం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజేంద్రన్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. రాజేంద్రన్ పెనుమూరు ఎంఈఓగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ప్రతి ఒక్కరికీ వైద్యం







టీ.పుత్తూరులో వైద్యసేవలందిస్తున్న డాక్టర్ వినయ్‌కుమార్, పైమాకులలో సేవలందిస్తున్న డాక్టర్ ప్రియాంక, ఐరాల: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత

తవణంపల్లె: ఫ్యామిలీ డాక్టర్‌తో ప్రతి ఒక్కరికీ వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారులు ప్రియాంక, వినయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని పైమాకులలో శనివారం డాక్టర్ ప్రియాంక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. టీ.పుత్తూరులో డాక్టర్ వినయ్‌కుమార్ గర్భవతులు, బాలింతలు, వృద్ధులకు పరీక్షలు చేశారు. గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. బీపీ, సుగర్‌వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి మాత్రలు పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ రాజమణి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, సుబ్రమణ్యం రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు పావని, మానస, ఏఎన్ఎం రోజా, దీపికలు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్

ఐరాల: మండలంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని పేరయ్యగారిపల్లెలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో 90 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని మందులు అందజేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎస్ జీవరత్న, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.